క్లుప్తంగా

పెద్దమ్మ తల్లికి పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం చీకురాయి లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం లో పాల్గొన్నారు. సర్పంచ్ త్రివేణి, జెడ్పీటీసీ రామ్మూర్తి, సతీశ్, చంద్రయ్య, రవి, శంకర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని రత్నాపూర్, ఆదివారంపేట రైతు వేదికల్లో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు హాజరై మాట్లాడారు. ముందుగా రైతులు ఎడ్లబండితో ర్యాలీ నిర్వహించారు. ఏవో భూక్యా మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, అల్లం పద్మ, గంట పద్మ, ఎలువాక కుమార్, బుర్ర పద్మ, విజయ, ఓదెలు, తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో రమేశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ పాల్గొన్నారు.

హైజెనిక్ కిట్లు పంపిణీ

జ్యోతినగర్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి ఆధ్వర్యంలో రామగుండం మండలంలోని న్యూపోరట్‌పల్లి, జంగాలపల్లి ఏరియాలోని 50 మంది నిరుపేదలకు హైజెనిక్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యులు గుళ్ల అంజన్ కుమార్, గంట్ల రాంచంద్రారెడ్డి, పొందుగుల సతీశ్‌రెడ్డి, తాళ్ల నరేందర్, జనతా సేవ ఫౌండేషన్ చైర్మన్ రాంకుమార్, రవి, శంకరయ్య పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సవరణకు అవకాశం

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని పోస్టాఫీస్ నందు ఆధార్ కార్డు కొత్తగా తీసుకోవడానికి, ఫొటో, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, అడ్రస్, బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవడానికి ఎలాంటి అదనపు రుసుం లేకుండా ఈ నెల 3వ తేదీ నుంచి ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి డివిజన్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ ప్రభాకర్ తెలిపారు.

పార్టీ కార్యక్రమమా? ప్రభుత్వ కార్యక్రమమా?



అధికారపార్టీ నేతలను నిలదీస్తున్న రైతులు

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన రైతు దినోత్సవం పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో వివాదాస్పదంగా మారింది. కొత్తపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ నుంచి సిలారపు సత్యం కొనసాగుతున్నారు. ఆ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు హల్‌చల్ చేశారు. ప్రదర్శనలో ఉంచిన ఎడ్లబండిని బీఆర్ఎస్ జెండాలతో అలంకరించారు. దీనికి సర్పంచ్ సత్యం అభ్యంతరం తెలిపాడు. ఇది పార్టీ కార్యక్రమమా? లేదా ప్రభుత్వ కార్యక్రమమా? అని మండల, జిల్లాస్థాయి అధికారులను ఫోన్‌లో నిలదీసినట్లు సమాచారం. అనంతరం రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో పలువురు రైతులు తాము పండించిన ధాన్యాన్ని మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు కోతలు విధిస్తున్నా పట్టించుకోకుండా ఇపుడు రైతు దినోత్సవం ఎందుకు పెడుతున్నారంటూ ప్రశ్నించారు. దీంతో కార్యక్రమం అర్ధంతరంగానే ముగిసిందని స్థానికులు పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుందాం

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుందామని విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజానందం అన్నారు. పెద్దపల్లిలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చేతివృత్తిదారులకు స్వయం ఉపాధి పొందేందుకు రాయితీ రుణాలను అందించాలని నిర్ణయం తీసుకుందని, అర్హులు సిద్ధంగా ఉండాలని కోరారు. నాయకులు కుమారస్వామి, శ్రీమన్నారాయణ, నారాయణస్వామి, పెద్దన్న, రమేశ్, అనిల్, సత్యనారాయణ, ప్రభాకర్, గోవర్ధన్, కృష్ణ, రవికుమార్, రఘునాథ్ పాల్గొన్నారు.

స్ట్రీట్‌ఫుడ్ ఘుమఘుమలు

- సాయంత్రం అల్పాహారం అందుబాటులో..
- అందరి చూపు అంబలి, గడ్క, సర్వపిండి వైపే
- దోశ బండికి దోస్తులవుతున్న యువత
- స్ట్రీట్ ఫుడ్‌పాయింట్‌తో నిరుద్యోగులకు ఉపాధి







కోల్‌సిటీ: సాయంత్రమైతే స్నాక్స్ కోసం జనం రోడ్లెక్కుతున్నారు. ఉద్యోగి నుంచి కార్మికుని వరకు టిఫిన్ల కోసం ఎగబడుతున్నారు. సాయంత్రం ఆరు దాటితే చాలు గోదావరిఖని గాంధీనగర్‌లోని 100 ఫీట్ల రహదారి అనేక రకాల స్ట్రీట్‌ఫుడ్‌కు అడ్డాగా మారింది.

అందరి చూపు హెల్తీ ఫుడ్ వైపే..

పని ఎలాంటిదైనా సాయంత్రం కాస్త స్నాక్స్ కడుపులో పడాల్సిందేనని పారిశ్రామిక వాసులు అంటున్నారు. జంక్ ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు వస్తుండటంతో అందరి చూపు హెల్తీ ఫుడ్ వైపే దృష్టిసారిస్తున్నారు. అంబలి, గడ్క, జొన్న రొట్టెలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

నోరూరిస్తున్న వంటకాలు..

గోదావరిఖని మెయిన్ రోడ్డులో వీధి రుచులు నోరూరిస్తున్నాయి. రాజేశ్ థియేటర్ కూడలి నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా కూడలి వరకు కొత్తగా వెలసిన వీధి ఆహార విక్రయశాలలు, సాయంత్రం అయ్యిందంటే చాలు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. రూ.10లకే జొన్న రొట్టె, చపాతీలు, ఫుట్‌పాత్‌పై కూర్చొని వేడివేడిగా లాగిస్తున్నారు. స్థానిక రుచులైన అంబలి, గడ్క, సర్వపిండి, మిర్చీలు, పకోడీలు, చెకోడీలు మొదలుకొని రాజస్థానీ ఫాలుదా, కుల్ఫీ, అంతర్జాతీయ అరబ్ మండీ లభిస్తాయి.

నిరుద్యోగులకు ఉపాధి..

కొత్త రకం చురులకు శ్రీకారం చుడుతున్న నిరుద్యోగ యువత స్ట్రీట్‌ఫుడ్ సెంటర్లను నిర్వహిస్తూనే, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. కొందరు మహిళలు కర్రీ పాయింట్ నిర్వహిస్తూ తాము ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు.

నిరుద్యోగులకు ఉపాధి



నేను బీటెక్ పూర్తి చేసి, ఎల్ఎల్‌బీ చదువుతున్న. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కిర్రాక్ బిర్యానీ అడ్డా నడిపిస్తున్న. బిర్యానీ పాయింట్ ద్వారా మరో ఐదుగురు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న. శుభకార్యాలకు కూడా ఆర్డర్‌పై వంటలు తయారు చేస్తున్న.

– కిరణ్‌జీ, బిర్యానీ సెంటర్ నిర్వాహకుడు

23 రకాల వంటలు



రుచికరమైన వంటలు తయారు చేయడం నా హాబీ. అందుకే ఇంట్లో వాళ్ల సపోర్ట్‌తో కర్రీ పాయింట్ నడుపుతున్న. 23 రకాల వంటలను ప్రతిరోజూ తయారు చేస్తున్నాం.

– స్వప్న, కర్రీ పాయింట్ నిర్వాహకురాలు

ప్రతిరోజూ జొన్నరొట్టె



గాంధీనగర్ రోడ్లపై రుచికరమైన కూరలు, భోజనం, జొన్న రొట్టెలు, చపాతీలు, ఇడ్లీ, దోశ అన్నీ దొరుకుతున్నాయి. ప్రతిరోజూ జొన్నరొట్టె కొంటున్నాను. సాయంత్రమైతే ఈ రోడ్డంతా బిజీగా మారు

– ఎంకె ఆనంద్, సింగరేణి కార్మికుడు

దశాబ్ది ఉత్సవాల్లో రైతు సంబరాలు



మంథని: సూరయ్యపల్లిలో ర్యాలీ



ధర్మారం: దొంగతుర్తిలో ఎడ్లబండిలో ఎంపీపీ



ఓదెల: గుండ్లపల్లెలో కోలాట ప్రదర్శన

మంథని/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/ఓదెల: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లావ్యాప్తంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున ర్యాలీలు చేపట్టారు. మండలంలోని రైతు వేదికల్లో ఎడ్లబండ్ల ర్యాలీలు నిర్వహించారు. మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వశక్తి మహిళలు రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో రైతులతో ర్యాలీ నిర్వహించారు.



కాల్వశ్రీరాంపూర్: కూనారంలో ర్యాలీ



జూలపల్లి: తేలుకుంటలో దశాబ్ది ఉత్సవాలు

రైలు ప్రమాద కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని: రైలు ప్రమాద కారకులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. ఒడిశాలో శుక్రవారం రాత్రి ఒకేచోట ఏకంగా మూడు రైళ్ల ప్రమాదానికి గురై వందలమందికి పైగా దుర్మరణం పాలయ్యారని, 350మంది క్షతగాత్రులయ్యారన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం



మాట్లాడుతున్న రమేశ్

పాలకుర్తి: రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేశ్ ఆరోపించారు. పాలకుర్తి మండల పరిధిలోని బసంత్‌నగర్, ఈసాలతక్కళ్లపల్లి, కుక్కలగూడుర్, వేంనూర్ గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం టీఎల్‌పీ నాయకులు పరిశీలించారు. రైతులను తాలు, తేమ, తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో రైతులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జక్కం కవిత, యూత్ అధ్యక్షుడు అఖిల్‌వర్మ, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యడ శివరాం, రజిత, సాయితేజ, ఆనందరావు, రాజేశం, మల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో నిర్వాసితులకు అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న రాజన్న

జ్యోతినగర్: ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో స్థానిక భూనిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కే.రాజన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో మాట్లాడారు. భూములు, ఇళ్లు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని సంస్థ ప్రారంభంలో ఒప్పందం చేసుకుందని, మొదటి, రెండో దఫా ఉద్యోగాలు ఇచ్చి ఇప్పుడు నిలిపివేయడం ఏంటని ప్రశ్నించారు. హౌజ్ కీపింగ్, ఆపరేషన్ మెకానికల్ లొకేషన్లలో అవకాశాలు ఉన్నా వేరే వ్యక్తులను చేర్చుకుంటున్నారని విమర్శించారు. అనంతరం ఈడీ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి నరేష్, కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, బుచ్చయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకరమ్మ (50) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. కుటుంబ అవసరాల నిమిత్తం చేసిన అప్పు ఎలా తీర్చాలోననే బెంగతో తరచూ మదనపడేది. ఈ క్రమంలో క్రిమిసంహారక మందు తాగింది. ఆమెను కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించిందని తెలిపారు. మృతురాలి భర్త పర్శరాం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

✦ గడ్డివాములు దగ్ధం

పెద్దపల్లిరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గడ్డివాములు దగ్ధమయ్యాయి. హన్మంతునిపేటలో నూనె రాజయ్యకు చెందిన గడ్డివాము శనివారం దగ్ధమైంది. మంటలకు షెడ్డు, ఎడ్లబండికి మంటలు అంటుకున్నాయి. కొత్తపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారంలోనూ గడ్డివాములు కాలిపోయాయని అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

✦ కరెంట్ షాక్‌తో నాలుగు పాడిగేదెలు మృతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పాలితంలో శనివారం కరంట్ షాక్‌కు గురైన నాలుగు పాడిగేదెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన గంగాధరి రమేశ్, చాట్ల కృష్ణకు చెందిన గేదెలు మేత మేస్తుండగా తెగి పడి ఉన్న 11కేవీ విద్యుత్ తీగ తగలడంతో గేదెలు మృతిచెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పశువులు మృతిచెందాయని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

✦ రైతు సంక్షేమమే లక్ష్యం

యైటింక్లయిన్‌కాలనీ: రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రామగిరి మండలం సుందిళ్ల క్లస్టర్ రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన దీపాలంకరణ, ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

వేసవి క్రీడాశిక్షణా శిబిరం ముగింపు

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నెలరోజులుగా నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశం, ఉపసర్పంచ్ మహేశ్, కోచ్ కూసి రాకేశ్ ఉన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట



పుట్నూర్‌లో ఎడ్లబండిపై ఎమ్మెల్యే చందర్

పాలకుర్తి: కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం పుట్నూర్ క్లస్టర్ పరిధి రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామ కూడలి నుంచి రైతువేదిక ప్రాంగణం వరకు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఎల్కలపల్లి క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య, ఎంపీడీవో లలిత, ఎంపీవో షబ్బీర్‌పాషా, కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, వైస్‌ఎంపీపీ ఎర్రంస్వామి, సర్పంచ్‌లు రావుల శారద, దుర్గం జగన్, ఎంపీటీసీ గంగాధర రమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



బడిబాటలో సెక్టోరియల్ అధికారి విజయ్‌కుమార్

జ్యోతినగర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా సెక్టోరియల్ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. పర్మినెంట్ టౌన్‌షిప్‌లో జెడ్పీహెచ్‌ఎస్ ఎన్టీపీసీ స్కూల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చదువుకు దూరమైన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీధర్, సీఆర్‌పీ రాంకుమార్, అంజన్‌కుమార్, అనురాధ, ప్రశాంత్, దేవిక, అంజమ్మ పాల్గొన్నారు.

పొట్యాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ పొట్యాల కాంప్లెక్స్ పరిధిలో తొలిరోజు 2023–24కు గాను ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ టీచర్లు ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయులు రఘుపతిరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



మాట్లాడుతున్న మేయర్ అనిల్‌కుమార్

జ్యోతినగర్: అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రామగుండం నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. మూడో డివిజన్ మేడిపల్లి రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం వ్యవసాయాధికారి కె.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు ఎన్వీ రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, కవితా సరోజిని, సతీశ్‌కుమార్, రైతుబంధు మండల అధ్యక్షుడు గౌస్ పాషా, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ధరణి పోచయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్లు లక్ష్మణ్‌రావు, వ్యవసాయ అధికారి ప్రకాష్, ఏఈవో మహేందర్, ఏఎస్సై చక్రపాణి, కవితారెడ్డి, కుమ్మరి శారద పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో పద్మశాలీల సత్తా చాటాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రమేశ్

సుల్తానాబాద్: రాబోయే ఎన్నికల్లో పద్మశాలీల సత్తా చాటాలని పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయిల రమేశ్ పిలుపునిచ్చారు. ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ సమీపంలో నిర్వహించే జిల్లా పద్మశాలి కుటుంబ సమ్మేళనానికి జిల్లాలో ఉన్న పద్మశాలి కుటుంబ సభ్యులు అధికంగా తరలిరావాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. సంఘం ఉపాధ్యక్షుడు వలస నీలయ్య, నాయకులు గుండు మురళి, ఆడెపు అంబదాస్, పెగడ పర్శరాములు, తుమ్మ శంకరయ్య, సామల రాజేంద్రప్రసాద్, హరికృష్ణ, వల్స రాజమౌళి, సుంక మహేశ్, కుర్మ శ్రీనివాస్, బొద్దుల వెంకన్న, ఎలిగేటి రమేశ్, గుండా లక్ష్మీనారాయణ, ఆడెపు సదానందం పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్: ఈనెల 4న ఆదివారం ఓదెల మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు గోలి సుధాకర్ పిలుపునిచ్చారు. శ్రీభక్త మార్కండేయ ఆలయంలో శనివారం కరపత్రాలు విడుదల చేశారు. గోలి శ్రీకాంత్, ఆడెపు శ్రీనివాస్, చీకట్ల మొండయ్య, డాక్టర్ రాజమల్లు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై బీఎల్‌వోలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ జాహెద్‌పాషా

కోల్‌సిటీ/రామగుండం: రామగుండం మండల పరిధిలోని బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు ఓటు నమోదుపై అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, మండల తహసీల్దార్ జాహెద్ పాషా అవగాహన కల్పించారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు నమోదుపై సమావేశం నిర్వహించారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు ఇంటింటా సర్వే చేసే పద్ధతి, కొత్తగా నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న మిత్ర బృందం

రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1985–86లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అనుమాస సుధాకర్(53) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో బాల్యమిత్ర బృందం శనివారం స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో నివాసముంటున్న మృతుడి భార్య సుభాషిణికి రూ.33వేలతో పాటు రూ.3వేల విలువ చేసే నిత్యావసరాలు అందజేశారు. బాల్యమిత్రులు రియాజ్ అహ్మద్, రమేశ్, శ్రీనివాస్, కాసనగొట్టు శ్యాంసుందర్, వెంకటస్వామి, కనకయ్య, రాజేశం, అంజయ్య, అనురాధ, జయశీల, శ్రీదేవి, ఝాన్సీ ఉన్నారు.

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలి

గోదావరిఖని: జాతీయ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన లోక్‌సభ సభ్యుడు బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఐఎఫ్‌టీయూ, పీవోడబ్ల్యూ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక లేబర్‌కోర్టు సమీపంలోని పైలాన్‌వద్ద శనివారం నిరసన తెలిపారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ.కృష్ణ, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కె.జ్యోతి, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నరేశ్, అశోక్, శంకర్, బుచ్చమ్మ, కల్యాణి, పద్మ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్నారు

సుల్తానాబాద్: రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ధాన్యాన్ని మిల్లులకు పంపిస్తే మిల్లర్లు 10 కిలోల వరకు కోత పెడుతున్నారని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రైతులే రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు.